వైఎస్సార్‌సీపీతోనే పేదలకు న్యాయం


మాట్లాడుతున్న పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక


మడకశిర వైబీహళ్లిలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు


రొళ్ల మండలం రత్నగిరిలో పార్టీ జెండా ఎగుర వేస్తున్న నాయకులు

హిందూపురం టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఏదైనా చెప్పారంటే తప్పక చేసితీరుతారని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 18వ వార్డు బోయపేట సచివాలయం వద్ద పట్టణ ఏ బ్లాక్ కన్వీనర్ సీఎం సాధిక్, జేసీఎస్ కన్వీనర్ శివ శంకర్‌రెడ్డి, వార్డ్ ఇచార్జ్ కవిత ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సచివాలయ పరిధిలో లబ్దిదారులకు చేకూరిన లబ్ధిని వివరిస్తూ డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా టీఎన్ దీపిక మాట్లాడుతూ.. బోయపేట వార్డు సచివాలయ పరిధిలో డీబీటీ, నాన్ డీబీటీ కింద రూ.18,42,12,496 లబ్ధి చేకూరిందన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. ఆ పరిస్థితిని సమూలంగా మార్చాలని సంకల్పించిన వైఎస్ జగన్ 2019 ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నేత హోదాలో మేనిఫెస్టో విడుదల చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన రోజు నుంచి చిత్తశుద్ధితో హామీలను అమలు చేశారని కొనియాడారు. ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలిచే జగనన్నకే మరోసారి ఓటు వేసి సీఎంగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బలరాంరెడ్డి, కౌన్సిలర్లు రోషన్ అలీ, లక్ష్మి, షాజియా, మల్లికార్జున, నాగేంద్రమ్మ, మణి, జయప్ప, సునీత, జేసీఎస్ కన్వీనర్ నౌషాద్, సోషల్ మీడియా టౌన్ కన్వీనర్ సుహెల్, వార్డు ఇన్‌చార్జ్‌లు డిష్ చాంద్, నాగరాజు, నాయకులు తిమ్మారెడ్డి, మస్తాన్, శివన్న, భాను, భారతి, కవిత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ: రాళ్లపల్లిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని సర్పంచ్ లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు డీఎల్ యంజారేగౌడ్ మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు బూటకపు హామీలతో ప్రజలను మభ్యపెట్టేందుకు తోక పార్టీలతో కలిసి వస్తున్నారని, అలాంటి మాటలను నమ్మవద్దని సూచించారు. జేసీఎస్ కన్వీనర్ శివకుమార్ మాట్లాడుతూ పేదల పక్షపాతి జగనన్న మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. అనంతరం గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. నాయకులు పాండు, గిరి తదితరులు పాల్గొన్నారు.


వడిగేపల్లిలో పథకాలు వివరిస్తున్న నాయకులు


గుడిబండ మండలం రాళ్లపల్లిలో..

జగనన్నను మరోసారి ఆశీర్వదించండి

మడకశిరరూరల్: అర్హతే ప్రామాణికంగా ప్రతి ఇంటికీ సంక్షేమ లబ్ధి చేకూర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. వైబీహళ్లి గ్రామ సచివాలయంవద్ద గురువారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. వైబీహళ్లి గ్రామ సచివాలయంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయ పరిధిలోని ప్రజలకు నాలుగున్నరేళ్లలో రూ.28.65 కోట్ల మేర ప్రభుత్వం ద్వారా లబ్ధి చేకూరిందన్నారు. తాలుకా బూత్ మేనేజర్ సత్యనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ మూర్తి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మంజునాథ్, మండల ఎస్సీ సెల్ నాయకులు జమ్మానిపల్లి మూర్తి, ఎంపీటీసీ రంగనాథప్ప, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రయాదవ్, వివిధ కమిటీ సభ్యులు బాలకృష్ణారెడ్డి, నాగభూషణరెడ్డి, దొడ్డయ్య, నరేష్‌రెడ్డి, రంగనాథ్, తదితరులు పాల్గొన్నారు.

రొళ్ల: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం జరిగిందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ నాగేంద్ర పేర్కొన్నారు. గురువారం రత్నగిరి సచివాలయం ఆవరణలో సర్పంచ్ చిన్నరంగప్ప అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నరేళ్ల పాలనలో ఎన్నడు లేని విధంగా సీఎం జగన్‌మోహన్ రెడ్డి సారథ్యంలో సంక్షేమ పథకాలు అందాయన్నారు. గ్రామాల్లో సచివాలయాల ద్వారా వలంటీర్ల సహాయంతో నేరుగా లబ్ధిదారుల ఇంటికే పథకాలు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లతో కలిసి పార్టీ జెండాను ఎగురవేశారు. సచివాలయం కన్వీనర్లు వెంకటేశప్ప, రవీంద్రరెడ్డి, శివన్న, వలంటీర్లు పాల్గొన్నారు.

ఉత్సాహంగా

వై ఏపీ నీడ్స్ జగన్

గోరంట్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేదల అభివృద్ధి– సంక్షేమం కోసం కృషి చేశారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప పేర్కొన్నారు. గురువారం మండలంలోని వడిగేపల్లిలో మండల ఉపాధ్యక్షుడు నాగభూషణరెడ్డి ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, వలంటీర్లు, గృహ సారథులతో కలిసి ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ పేదలకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ నరసింహారెడ్డి, వడిగేపల్లి సచివాలయ కన్వీనర్ శంకరప్ప, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, స్థానిక నాయకులు రామాంజనరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఈ-కేవైసీకి నేడు ఆఖరు


ఈ-కేవైసీ చేస్తున్న అధికారులు

అమరాపురం: మండలంలోని వివిధ గ్రామాల్లో భూములు కలిగిన రైతులు శుక్రవారం సాయంత్రం లోపు ఈ-కేవైసీ చేయించుకోవాలని తహసీల్దార్ రమేష్‌బాబు తెలిపారు. గురువారం మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో వీఆర్వోలు, వీఆర్‌ఏలు కలిసి ఈ-కేవైసీ చేశారు. మిగిలిన రైతులు కూడా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కొనసాగుతున్న సామాజిక తనిఖీలు

రొద్దం: మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో జాతీయ గ్రామీణ ఉపాధి పనులపై సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్ గురువారం తెలిపారు. రూ.13 కోట్లకు సంబంధించిన పనులపై సామాజిక బృందం సభ్యులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. తనిఖీలు ముగిసిన తర్వాత బహిరంగ సభ ఉంటుందన్నారు.

అయ్యప్ప మాలధారులకు భిక్ష


అయ్యప్పమాలధారులకు భిక్ష ఏర్పాటు చేసిన దృశ్యం

పరిగి: మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో పరిగి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో 200 మంది అయ్యప్ప మాలధారులకు భిక్ష ఏర్పాటు చేశారు. వేణుగోపాలరావు దివ్య ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్టు పేరుతో ఉమ్మడి అనంతపురం జిల్లాలోనూ పలు సామాజిక సేవలు చేస్తున్నారు.

103 మందికి వైద్య పరీక్షలు

హిందూపురం అర్బన్: వెంకటాపురం గ్రామంలో గురువారం వాసవ్య మహిళా మండలి, విప్రోకేర్ సహకారంతో కుశాల్ కేర్ క్లినిక్ వారు ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరంలో 103 మందికి వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందజేసినట్లు డాక్టర్ గౌతమి తెలిపారు. వాతావరణ మార్పులతో జలుబు, దగ్గుతో పాటు చిన్నపిల్లల్లో నిమోనియాకు సంబంధించిన వ్యాధులు వస్తున్నాయన్నారు. కాచిన నీరు తాగాలన్నారు.

ఎలుగు బంటి సంచారం


వినాయక నగర్ లో సంచరిస్తున్న ఎలుగుబంటి

పావగడ: చుట్టూ కొండలు, గుట్టలు, అటవీ ప్రాంతాలు ఉండడంతో ఎలుగుబంట్లు, అడవి పందులు, చిరుతల సంచారం పట్టణ పరిసరాల్లో జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో స్థానిక వినాయక నగర్ లోని విద్యుత్ కార్యాలయం వెనుక భాగంలో ఓ ఎలుగుబంటి బుధవారం రాత్రి ప్రత్యక్షమై ఆ ప్రాంత నివాసులను భయ భ్రాంతులకు గురి చేసింది. సమీపంలో ని గంగమ్మ గుడి వద్ద నుంచి ఎలుగు బంటి వినాయక నగర్ లోకి ప్రవేశించింది. ఎలుగుబంటి రాక ను గమనించిన పలువురు గట్టి గా కేకలు వేసి తరిమి కొట్టడానికి ప్రయత్నించారు. జనం కేకల శబ్దానికి భయంతో ఎలుగుబంటి పొలిమేరలు దాటి కొండల ప్రాంతం లోకి వెళ్లిపోయింది. మృగాల బెడదను అరికట్టడంలో స్థానిక అటవీ శాఖ అధికారులు విఫల మవుతున్నారని స్థానికులు ఆరోపించారు.

తరగతులు నిర్వహించండి



ఆందోళన నిర్వహిస్తున్న విద్యార్థులు

పావగడ: అతిథి అధ్యాపకుల సమ్మెతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే తరగతులు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు గురువారం పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తాలూకా కార్యాలయం వద్ద చేపట్టిన ఆందోళన లో ఏబీవీపీ పట్టణ సంయోజకులు మనోజ్ మాట్లాడుతూ అతిథి అధ్యాపకులు తమ డిమాండ్లు తీర్చుకోడానికి నిరవధిక సమ్మె చేపట్టడంతో కళాశాల తరగతులు సజావుగా జరగక సిలబస్ పూర్తి కాకుండా పరీక్షల సమయంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే అధ్యాపకులను నియమించి తరగతులు జరిగేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్ వరదరాజుకు వినతి పత్రం అందించారు.

నేడు మారెమ్మ విగ్రహావిష్కరణ

పరిగి: ఎర్రగుంటలో నూతనంగా నిర్మించిన మారెమ్మ ఆలయంలో విగ్రహావిష్కరణకు ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ హాజరవుతున్నారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు ఎర్రగుంటలో జరిగే విగ్రహావిష్కరణ క్రతువులో ఆయన పాల్గొంటారన్నారు.

చేనేత, జౌళీశాఖ శిక్షణ కేంద్రం తనిఖీ

హిందూపురం అర్బన్: పట్టణంలోని చేనేత, జౌళీశాఖ శిక్షణ కేంద్రాన్ని గురువారం ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సునీత తనిఖీ చేశారు. ఎంత మంది ఇక్కడ శిక్షణ తీసుకుంటున్నారు? ప్రభుత్వం నుంచి అందుతున్న నిధులు? ఒక్కక్కరికి ఎన్ని రోజులు శిక్షణ ఇస్తారనే వివరాలపై ఆరా తీశారు. శిక్షకులు ఎంత మంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. శిక్షణ కేంద్రంలో సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

గిరిజన బాలికల సంక్షేమ హాస్టల్ పరిశీలన


విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు

గోరంట్ల: స్థానిక గిరిజన బాలికల సంక్షేమ పాఠశాల హాస్టల్‌ను ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బోయ లత , కేబీ శంకరయ్య గురువారం పరిశీలించారు. మెనూప్రకారం భోజనం ఇవ్వలేదని, కనీసం హాస్టల్ మెనూ బోర్డును ఏర్పాటు చేయలేదని బోర్డు సభ్యులు తెలిపారు. విద్యార్థులకు మినిరల్ వాటర్ అందిచలేదని కేవలం పంచాయతీ తాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. సరైన పౌష్టికాహారం ఇవ్వక విద్యార్థులు అనారోగ్యం బారిన పడి సొంతూళ్లకు వెళ్లినట్లు విద్యార్థులు కమిటీ సభ్యులకు తెలిపారు. స్టోర్ రూంలో ఉండాల్సిన బియ్యం, ఇతర ప్రదేశంలో ఉంచినట్లు కమిటీ సభ్యులు గుర్తించారు.

బాల్య వివాహాలు అరికడదాం

అమరాపురం: స్థానిక మహిళ సంఘం కార్యాలయంలో బాల్య వివాహాల నిర్మూలనపై ఏపీఎం తిప్పన్న ఆధ్వర్యంలో గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు బాలికలను బాగా చదివించాలన్నారు. ముఖ్యంగా 18 ఏళ్లు పూర్తి చేసుకున్న తర్వాతే వివాహం చేయాలన్నారు.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

రొద్దం: మండల వ్యాప్తంగా రెండు రోజులుగా అంగన్‌వాడీ వర్కర్లు విధులు హాజరు కాకపోవడంతో అంగన్‌వాడీ సెంటర్లలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీఓ రాబర్ట్‌విల్సన్ గురువారం తెలిపారు. సచివాలయ మహిళా సిబ్బంది, వలంటీర్లను, మహిళా యానిమేటర్లు పాఠశాలల్లో పని చేస్తున్న భోజన ఏజెన్సీలను ఏర్పాటు చేసి గర్భిణులు, చిన్నారులు పౌష్టికాహారం అందజేసినట్లు వివరించారు. తహసీల్దార్ పంచనామా చేసి సెంటర్లను తెరిచినట్లు తెలిపారు.

నేడు 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలు

అగళి: మండలంలోని అన్ని సచివాలయాల్లో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ప్రారంభిస్తున్నట్లు ఎంపీడీఓ రవిప్రసాద్ తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే తిప్పేస్వామి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొనాలని కోరారు.

నదిలో కలుస్తున్న గార్మెంట్స్ వ్యర్థాలు


కాలువపల్లి నిషా గార్మెంట్స్ వ్యర్థ రసాయనిక పదార్థాలతో కలుషితమైన జయమంగళి నది

పరిగి: మండలంలోని కాలువపల్లి వద్ద ఉన్న నిషా డిజైన్స్ (కొత్త పేరు టెక్స్‌పోర్టు టెక్స్‌టైల్స్) గార్మెంట్స్ పరిశ్రమ వ్యర్థాలు జయమంగళి నదిలోకి చేరుతుండడంతో నీరు కలుషితమవుతోంది. దాదాపు పదేళ్ల క్రితమే ఏర్పాటైన నిషా డిజైన్స్ గార్మెంట్ పరిశ్రమ నుంచి వెలువడే వ్యర్థపు నీరు, రసాయన పదార్థాలు సమీపంలో ఉన్న జయమంగళి నదిలోకి వదులుతున్నారు. గతేడాది కురిసిన వర్షాలతో జయమంగళి నది దాదాపు నాలుగు నెలలుగా ఉధృతంగా ప్రవహించింది. దీంతో పరిసర ప్రాంతాలన్నీ భూగర్భ జలాలు పెరిగాయి. వ్యవసాయానికి అనువుగా ఉండేది. ఇటీవల గార్మెంట్స్ పరిశ్రమ నుంచి వెలువడిన వ్యర్థాలు నీటిలో కలిసిపోవడంతో ఆనీటిని తాగిన జీవాలు మృత్యువాతపడ్డాయి. ఈ ప్రాంతానికి వందలాదిగా గొర్రెలు, మేకలు, ఆవులు, గేదెలు మేత కోసం తీసుకొస్తుంటారు. అయితే గార్మెంట్స్ యాజమాన్యం ఇప్పటికీ నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తోందని రైతులతో పాటు ప్రజలు, పాడి రైతులు వాపోతున్నారు.

వరద బాధితులకు ఆపన్నహస్తం


చెన్నై వరద బాధితులను ఆదుకునేందుకు సరుకులు సిద్ధం చేస్తున్న దృశ్యం

పావగడ: స్థానిక శ్రీ రామకృష్ణ సేవాశ్రమం ఆధ్వర్యంలో తమిళనాట ఇటీవల సంభవించిన పెను తుఫాను కారణంగా చెన్నై మహానగరం అతలాకుతలమైంది. నిరాశ్రయులైన వేలాది మందిని తక్షణం ఆదుకోడానికి ఆశ్రమం అధినేత స్వామి జపానంద నిత్యావసర సరుకులను సిద్ధం చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఆశ్రమం ఆవరణలో సుమారు 3 వేల సంచుల నిత్యావసర సరుకులను ఆశ్రమ సిబ్బంది, మహిళా సేవా కార్యకర్తలు సిద్ధం చేశారు. త్వరలోనే సరుకుల సంచులను చెన్నై నగరానికి తరలించి బాధితులకు అందిస్తామని స్వామిజీ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సీఐ సురేశ్ మాట్లాడుతూ జపానంద స్వామిజీ సేవలు అనితర సాధ్యమన్నారు.

అల్లా దృష్టిలో అందరూ సమానమే


మాట్లాడుతున్న హజరత్ మౌలానా ఖలీలూ ఉల్మ సజ్జిద్ నోమనీ సాబ్


ఇస్తెమాకు హాజరైన ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్, పట్టణ ప్రముఖులు

హిందూపురం: అల్లా దృష్టిలో అందరూ సమానమే. మంచి పనులు, దైవప్రార్థన సన్మార్గంతో చేరువ కావాలని హజరత్ హజరత్ మౌలానా ఖలీలూ ఉల్మ సజ్జిద్ నోమనీ సాబ్ అన్నారు. హిందూపురం ఎంజీఎం గ్రౌండ్‌లో గురువారం రాత్రి ఇస్లామిక్ ముస్లిం ఇస్తెమా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హజరత్ మౌలానా ఖలీలూ ఉల్మ సజ్జిద్ నోమనీ సాబ్, జామియా ఇస్లామియా మౌలానా షోయబ్‌ల్లాఖాన్, ఎమ్మెల్సీ ఇక్బాల్ మాట్లాడారు. యువకులు ఇస్లాం అర్థం చేసుకోవాలన్నారు. ప్రార్థనలు చేయడంతోనే సరిపోదని తెలిపారు. ఇస్లాంలో మంచి నడవడిక క్రమశిక్షణ ఉంటుందన్నారు. మంచి విషయాలు చెప్పే సమయంలో శ్రద్ధగా విని అర్థం చేసుకుని నడుచుకోవాలని చెప్పారు. గట్టిగా మాట్లాడటం, ఇతరులను ఇబ్బంది పెట్టడం వంటివి దైవరాధన అనిపించుకోదని తెలిపారు. పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ముస్లిలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

సైకిల్ స్టాండ్ నిర్వహణకు టెండర్ల ఆహ్వానం

హిందూపురం టౌన్: స్థానిక జిల్లా ప్రభుత్వాస్పత్రిలో 2024 జనవరి 1 నుంచి సంవత్సర కాలం పాటు సైకిల్ స్టాండ్ నిర్వహణకు సీల్డ్ టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రోహిల్ కుమార్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నెల బాడుగ రూ.25,060 నిర్ణయించామని, అంతకంటే ఎక్కువ మొత్తంలో టెండరుదారుడికి కాంట్రాక్ట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చేత గుర్తింపబడిన ఏజెన్సీలు టెండర్‌లో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

రూ.50,120 దరావత్తును మెడికల్ సూపరింటెండెంట్, జిల్లా వైద్యశాల, హిందూపురం పేరిట డిమాండ్ డ్రాఫ్ట్ ఇవ్వాలన్నారు. సీల్డు టెండర్లను ఈనెల 22న తెరవడం జరుగుతుందని తెలిపారు. టెండర్ ఫారాలను ప్రభుత్వ ఆస్పత్రిలోని కార్యాలయంలో పొందాలని సూచించారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం


33వ వార్డు మేళాపురం వద్ద సమస్యలను తెలుసుకుంటున్న నాయకుడు వేణురెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘనీ

హిందూపురం: నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అందరూ పార్టీ విజయానికి కృషి చేయాలని నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా వైఎస్సార్‌సీపీ కుటుంబ సభ్యులను కలిసే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గురువారం 33వ వార్డు మేళాపురంలో కౌన్సిలర్ శివ ఆధ్వర్యంలో వార్డులోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలను కలిశారు. ఈ సందర్భంగా వేణురెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘనీ మాట్లాడారు. ఏ సమస్య వచ్చినా ఎల్లవేళలా పార్టీ మీకు తోడుగా ఉంటుందన్నారు. రానున్న ఎన్నికల్లో కలిసికట్టుగా పని చేసినప్పుడే నియోజకవర్గంలో టీడీపీ ఓడించి కొత్త చరిత్రను రాయగలమన్నారు. 2024 ఎన్నికల్లో టిఎన్.దీపికను ఎమ్మెల్యేగా గెలిపించుకుని సీఎం జగనన్న, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి బహుమతిగా ఇద్దామని పిలుపునిచ్చారు. అనంతరం నాయకులు చాంద్ బాషా, మజీద్ ముతవల్లి ఇందాద్, నాసిర్ ఖాన్, చికెన్ బాబా, జంశీర్, రాజు, ఖలీముల్ల, డిష్ రామంజి, టైలర్ బాబా, అల్లాబకాస్, బిస్మిల్లా, మహమ్మద్ కాసిం, షాకీర్ తదితరుల ఇళ్లకు వెళ్లి ఆప్యాయంగా పలకరించారు. 40 ఏళ్ల నుంచి హిందూపురంలో టీడీపీ గెలుస్తోందని.. ఈసారి వైఎస్సార్‌సీపీని గెలిపించి చరిత్ర తిరగరాద్దామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ ఏబ్లాక్ కన్వీనర్ సాదిక్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మహేంద్రరెడ్డి, యార్డ్ డైరెక్టర్ ఫరూక్, జేసీఎస్ కన్వీనర్ నౌషాద్, కౌన్సిలర్లు ఆసిఫ్, మల్లికార్జున, నాగరాజు, నాగరాజు, బాబు, నాయకులు నక్కలపల్లి శ్రీరాంరెడ్డి, ఆర్‌కె ఖలీల్, డాక్టర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లోకి నాగుపాము

పెనుకొండ రూరల్: అమ్మవారిపల్లిలోని కియా ఇండస్ట్రియల్ పోలీస్ స్టేషన్‌లో నాగుపాము గురువారం కనిపించింది. అప్రమత్తమైన సిబ్బంది.. చాకచక్యంగా నాగుపామును గోనెసంచిలో బంధించి, అటవీప్రాంతంలో వదిలివేశారు.

సీఎంకు కాంట్రాక్టు ఉద్యోగుల కృతజ్ఞతలు


సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్న అధ్యాపకులు

రొద్దం: కాంట్రాక్టు ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించడంతో సీఎంకు కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు సీఎంకు కృతజ్ఞతలు తెలియజేశారు.

శుభకార్యం

గోరంట్ల: స్థానిక కస్తూరి రంగనాథస్వామి ఆలయంలో జరిగిన వానవోలు సర్పంచు శ్రీరాములు సోదరుడు యల్లప్ప కుమారుడి వివాహ వేడుకకు ఎమ్మెల్యే శంకరనారాయణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు వానవోలు సహకార సంఘం అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ , జిల్లా సహకార బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకరరెడ్డి, ఉప సర్పంచ్ బాబు, స్థానిక నాయకులు భాస్కరరెడ్డి, ఓబుళరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE : HINDUPUR
O.P. 167/2023
R.V.Madhusudhan @ R.V.Nithin ...Petitioner
Vs
Smt. Kampa Chandrakala ...Respondent
NOTICE TO RESPONDENT
Smt. Kampa Chandrakala W/o. R.V. Madhusudhan @ R.V. Nithin D/o. K. Lakshmanna, R/o. D.No. 26-4-1171/8, R.T.C. Colony, Hindupur.
Whreas the petitioner has filed the above O.P. for divorce against respondent before the above said court and the same is posted to 20-12-2023 for your appearance. Hence you are hereby required to appear before the above said court **on 20-12-2023 at 10-30 A.M.** either in person or through an Advocate. Otherwise, the matter will be decided exparte.
(By Court Orders)
K. SADASIVA REDDY, Advocate HINDUPUR. Cell : 9491155881

లాభాల బాటలో ఉల్లి రైతులు

- క్వింటా రూ.4 వేలు పలుకుతున్న ధర
- సంతోషం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు


అమరాపురంలో ఉల్లిని ఆరబెట్టిన దృశ్యం

అమరాపురం: మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు ఉల్లి పంట సాగు చేసిన రైతులు లాభాల బాటలో పయనిస్తున్నారు. వివరాల్లోకెళితే..మండలంలోని తమ్మడేపల్లి, దేవగానపల్లి, పుల్లీకుంట, వి.అగ్రహారం , కె.శివరం, గొడనకుంట, మద్దనకుంట తదితర గ్రామాల్లో రైతులు ఖరీఫ్‌లో ఉల్లి పంట సాగు చేశారు. పంట బాగా దిగుబడి రావడంతో పాటు అధిక ధరలు ఉండడంతో రైతుల పంట పండింది. ముఖ్యంగా గత ఖరీఫ్‌లో వర్షం సక్రమంగా రాక పోవడంతో పంటకు తెగుళ్ల బెడద లేకుండా పోయింది. దీంతో పైరు ఏపుగా పెరిగి మంచి దిగుబడి వచ్చిందని రైతులు తెలిపారు. ప్రస్తుతం రబీ సీజన్‌లో పంటను రైతులు సాగు చేశారు. ప్రస్తుతం మార్కెట్లో ఉల్లి ధర రూ.40 వరకు పలుకుతోంది. దీంతో ఎప్పుడు లేని విధంగా లాభాలు వచ్చాయి. మడకశిర నియోజకవర్గంలోని గుడిబండ, రొళ్ల, అగళి, మడకశిర మండలాల్లో 50 ఎకరాల వరకూ ఉల్లి పంట సాగు చేశారు. ఈ పంట సాగు చేసిన వారికి మంచి ఆదాయం వస్తుందని రైతులు తెలిపారు. బెంగళూరు మార్కెట్లో క్వింటా ఉల్లి ధర రూ.4 నుంచి 5 వేల వరకూ పలుకుతోంది. దీంతో అధిక సంఖ్యలో రైతులు బెంగళూరుకు తరలిస్తున్నారు.

మంచి ఆదాయం



నాకున్న 3 ఎకరాల పొలంలో ఎకరాలో ఉల్లి పంట సాగు చేశా. గతంలో నష్టం వచ్చిన దృష్ట్యా ఈ ఏడాది తక్కువ సాగు చేశా. విత్తనాలు, మందులు, ఎరువులు కూలీ ఖర్చులు కలిపి మొత్తం రూ.40 వేలు ఖర్చు వచ్చింది. పంట దిగుబడి బాగా రావడంతో రూ.1.40 లక్షల ఆదాయం వచ్చింది.

– మల్లికార్జున రైతు తమ్మడేపల్లి

ఐదు ఎకరాల్లో ఉల్లి సాగు



నాకున్న 5 ఎకరాల్లో రెండెకరాల్లో ఉల్లి సాగు చేశా. తెగుళ్ల తక్కువ ఉండడంతో పంట ఏపుగా పెరిగింది. దిగుబడి బాగా వచ్చింది. దీంతో బెంగళూరు మార్కెట్‌కు తరలించి క్వింటా రూ.4వేలు అమ్మకం చేశా. ఖర్చులు పోనూ రూ.1.75 లక్షల ఆదాయం వచ్చింది. ఇంకా రెండో దశ పంట తొలగించాల్సి ఉంది.

– మంజునాథ, నగోనపల్లి అమరాపురం మండలం